క్లుప్తంగా

అన్నదాన భవనానికి విరాళం



చెక్కు అందజేస్తున్న దాత

కౌతాళం: జిల్లాలో ప్రసిద్ధి చెందిన ఉరుకుంద గ్రామంలో వెలసిన ఈరన్న స్వామి దేవాలయం వద్ద నిర్వహిస్తున్న నిత్యాన్నదాన నిర్వహణ కోసం నూతన భవనాన్ని విశాలమైన ప్రదేశంలో నిర్మించనున్నారు. శనివారం అనంతపురం వాస్తవ్యులైన ఉరుకుందరావు వారి కుంటుంబ సభ్యులు రూ.1,00,116 చెక్కు రూపంలో అందజేసినట్లు ఆలయ డిప్యూటి కమిషనర్ విజయరాజు తెలిపారు.

పాఠశాలలో గుడ్ల పరిశీలన

ఎమ్మిగనూరుటౌన్: పాఠశాలల్లో విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో అందజేసే గుడ్లను శనివారం ఎంఈఓ 2 మధుసూదన్‌రాజు పరిశీలించారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో వడ్డించే గుడ్ల సైజ్ చిన్నవిగా ఉన్నాయన్న ఆరోపణలు రావడంతో స్థానిక వీవర్స్‌కాలనీ హైస్కూల్, కేసీజీ ప్రాథమిక పాఠశాలల్లో గుడ్లను శనివారం ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో సీఆర్పీ ఖాశింపీర, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

అనుచిత వ్యాఖ్యలు సరికాదు



మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు

ఆదోని టౌన్: ఎమ్మెల్యే పార్థసారథి గారూ... తోటి ఆలూరు ఎమ్మెల్యే విరూపాక్షిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సబబు కాదని వైఎస్సార్‌సీపీ మాజీ మున్సిపల్ చైర్మన్ దేవదాస్, ఎస్సీ సెల్ విభాగం పట్టణాధ్యక్షుడు వై.పి.గంగాధర్ అన్నారు. శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. కర్నూలులో జరిగిన డీడీఆర్‌సీ సమావేశంలో ఆలూరు ఎమ్మెల్యే ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకొచ్చారన్నారు. అయితే ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి కల్పించుకుని ఐదేళ్లపాటు ఏమి పని చేశారని, సమస్యలన్నీ ఇప్పుడే పుట్టుకొస్తున్నాయా అంటూ తోటి ఎమ్మెల్యేపై అనుచిత వ్యాఖ్యలు చేయడం మంచి పద్ధతి కాదని హితవు పలికారు. ఎమ్మెల్యే ఆదోని అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. సమావేశంలో వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ పట్టణాధ్యక్షులు యేసేబు, నాయకులు చిన్నఈరప్ప, ఆరేకల్ రాము, కృష్ణ, లక్ష్మణ్, వేణు తదితరులు పాల్గొన్నారు.

భజన పోటీల విజేత కర్నూలు

ఎమ్మిగనూరుటౌన్: మండల పరిధిలోని కడిమెట్ల గ్రామంలో లక్ష్మీ చెన్నకేశవ స్వామి మహా రథోత్సవం సందర్భంగా నిర్వహించిన అంతరాష్ట్ర భజన పోటీల్లో కర్నూలుకు చెందిన్న పంచాక్షరి భజన బృందం మొదటి స్థానాన్ని కైవసం చేసుకుంది. విజేతగా నిలిచిన బృందానికి వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రకోట జగన్‌మోహన్‌రెడ్డి రూ.20వేల నగదు బహుమతిని అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ కేశన్న, నాయకుడు రాజీవ్‌రెడ్డి, గ్రామ పెద్దలు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

వక్ఫ్ బిల్లును రద్దు చేయాలి

ఎమ్మిగనూరుటౌన్: కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ సవరణ చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని సీపీఐ పట్టణ కార్యదర్శి రంగన్న, నాయకులు భాస్కర్‌యాదవ్, సమీవుల్లా డిమాండ్ చేశారు. శనివారం సీపీఐ ఆధ్వర్యంలో పట్టణంలోని సోమప్ప సర్కిల్‌లో ముస్లింలతో కలిసి ధర్నా చేపట్టారు సీపీఐ నాయకులు దాదావలి, మాలిక్, వీరేష్, తిమ్మగురుడు, విజయేంద్ర తదితరులు పాల్గొన్నారు.

మైనార్టీల ద్రోహి మోదీ

ఆదోని రూరల్: మైనార్టీల ద్రోహి ప్రధాని నరేంద్రమోదీ అని, దేశంలో ముస్లింలను అణచివేసేందుకు బీజేపీ కూటమి వక్ఫ్ సవరణ బిల్లును ఆమోదించిందని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కె.అజయ్‌బాబు, సీపీఐ పట్టణ కార్యదర్శి సుదర్శన్ అన్నారు. శనివారం పట్టణంలోని భీమాస్ సర్కిల్‌లో సీపీఐ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ మతోన్మాద విధానాలను వ్యతిరేకిస్తూ నిరసన కార్యక్రమం నిర్వహించారు. నాయకులు నాగరాజు, యల్లప్ప, లింగప్ప, రమేష్, సోమన్న తదితరులు పాల్గొన్నారు.

19న జాబ్‌మేళా

ఆదోని రూరల్: ఈనెల 19న ఆదోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో నిర్వహిస్తున్న జాబ్‌మేళాలకు సంబంధించిన పోస్టర్లను స్థానిక క్యాంపు కార్యాలయంలో శనివారం ఎమ్మెల్యే పార్థసారథి విడుదల చేశారు. ఉద్యోగ మేళాలో 13 బహుళ జాతీయ కంపెనీల ప్రతినిధులు పాల్గొంటారన్నారు. టెన్త్, ఇంటర్, డిగ్రీ, బీటెక్, డిప్లొమా, ఎంబీఏ పూర్తి చేసిన వారు అర్హులన్నారు. మరిన్ని వివరాలకు 91774 13642, 97039 93995 నంబర్‌లను సంప్రదించాలని జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి ఆనంద్‌రాజ్‌కుమార్ సూచించారు.

క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

ఆదోనిరూరల్/ఆదోని టౌన్: అంబేడ్కర్ జయంతి సందర్భంగా స్థానిక మున్సిపల్ మైదానంలో ఏర్పాటు చేసిన జై భీమ్ క్రికెట్ టోర్నమెంట్‌ను ఆదోని టూటౌన్ సీఐ రాజశేఖర్‌రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో జైభీమ్ నాయకులు ఆంజనేయులు, సాయిరామ్, ఆర్గనైజర్లు ఎంఎండీ ఆసిన్‌బాషా, సహారా బాల స్వామి తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ ఫలితాల్లో గురుకుల విద్యార్థుల ప్రతిభ

- 71 మంది పరీక్షలు రాయగా 70 మంది ఉత్తీర్ణత
- ఎంపీసీలో వెన్నెలకు 980 మార్కులు



వెన్నెల (980), సుశాంతి (978) అంబేడ్కర్ గురుకులం; కే.ఖాజాబీ (917), నుస్రత్ (900), షిఫాబాను (472), కేజీబీవీ (మైనార్టీ)



స్వాతి (438), గీతాంజలి (955) కేజీబీవీ (జనరల్)



రాఫత్ సుల్తాన (977), వాసియా నాజ్ (952) జీజేసీ



మానస (459) బీసీ గురుకులం



ఎమ్మిగనూరులో బాలికల జూనియర్ కళాశాలలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులతో ప్రిన్సిపాల్, అధ్యాపకులు

ఆదోని సెంట్రల్: ప్రభుత్వం శనివారం విడుదల చేసిన ఇంటర్మీడియెట్ ఫలితాల్లో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. సీనియర్ ఇంటర్ ఎంపీసీ, బైపీసీలో 71 మంది పరీక్షలు రాయగా 70 మంది ఉత్తీర్ణత సాధించినట్లు విద్యాలయం ప్రిన్సిపాల్ పద్మావతి తెలిపారు. జూనియర్ ఇంటర్‌లో బైపీసీ, ఎంపీసీ గ్రూపులలో 76 మంది పరీక్షలను రాయగా 68 మంది ఉత్తీర్ణత సాధించినట్లు ఆమె తెలిపారు. కస్తూర్బాగాంధీ మైనార్టీ విద్యాలయంలో రిటైల్ మార్కెటింగ్ కోర్సులో 9 మంది పరీక్షలను అందరూ ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ అంజలీదేవి తెలిపారు. జూనియర్ ఇంటర్ ఎంపీహెచ్‌డబ్ల్యూ కోర్సులో 31 మంది పరీక్షలు రాయగా 30 మంది ఉత్తీర్ణత సాధించినట్లు వెల్లడించారు. కస్తూర్బాగాంధీ జనరల్ విద్యాలయంలో ఎంపీసీ గ్రూపులో 28 మంది పరీక్షలు రాయగా 21 మంది ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ శాంతి తెలిపారు. జూనియర్ ఇంటర్‌లో 39కి గాను 28 మంది ఉత్తీర్ణత సాధించారన్నారు.

ప్రభుత్వ బాలికల కళాశాల..

ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో సీనియర్ ఇంటర్‌లో 242 మంది పరీక్షలు రాయగా 199 మంది ఉత్తీర్ణత సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు. జూనియర్ ఇంటర్‌లో 233 మంది విద్యార్థినులు పరీక్షలు రాయగా 136 మంది ఉత్తీర్ణులైనట్లు తెలిపారు.

- మహాత్మ జ్యోతిరావ్‌పూలే బీసీ గురుకుల పాఠశాలలో జూనియర్ ఇంటర్‌లో 144 మందికి గాను 143 మంది ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ యమునాదేవి తెలిపారు.
- జ్యోతిర్మయి జూనియర్ కళాశాలలో జూనియర్ ఎంపీసీలో శ్రీకర్ 462, మనోహర్ 456/470, ఎంఈసీలో పూజిత 486, సీఈసీ గ్రూపులో సనా సుల్తానా 475 మార్కులు, కౌసర్ జాహన్ 980 మార్కులను సాధించినట్లు కరస్పాండెంట్ మురళీబాబు, గోవిందరాజులు తెలిపారు. సీనియర్ ఎంఈసీ గ్రూపులో ఉమాదేవి 971, సీఈసీలో ఉజ్మాఫెసెన్ 918 మార్కులను సాధించారన్నారు.
- సాయి జూనియర్ కళాశాలలో జూనియర్ ఎంపీసీలో చంద్రశేఖర్ రెడ్డి 451, సైమన్ పాల్ 447, బైపిసీలో 326, సీఈసీలో ఇషాసోని 449, ఆసియా బాను 418 మార్కులను సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ జనార్దన్ రెడ్డి తెలిపారు. సీనియర్ ఎంపీసీలో భరత్ సింహారెడ్డి 957, హారిక రెడ్డి 918, బైపీసీలో రాఘవ 941, సంజన్న 812, సీఈసీలో ఫాతిమా మహెక్ 942 మార్కులను సాధించారన్నారు.
- అక్షరశ్రీ కళాశాలలో జూనియర్ ఎంపీసీ రామలింగ 465, క్రిష్ణశ్రీ 464. సీనియర్ ఎంపీసీలో రామక్రిష్ణ 989 మార్కులను సాధించారు. జూనియర్ బైపీసీలో కే. ఫాతిమా 432, సీనియర్ బైపీసీలో యువరాజు 990 మార్కులను సాధించారని కరస్పాండెంట్, మేఘనాథరెడ్డి ప్రిన్సిపాల్ శ్రీధర్ రెడ్డి తెలిపారు.

ఎమ్మిగనూరు బాలికల కళాశాలలో 85 శాతం ఉత్తీర్ణత

ఎమ్మిగనూరుటౌన్: ఇంటర్మీడియెట్ ఫలితాల్లో పట్టణంలోని బాలికల ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థినులు సత్తా చాటారు. ద్వితీయ సంవత్సరంలో 85 శాతం ఉత్తీర్ణత సాధించగా, మొదటి సంవత్సరంలో 82 శాతం ఉత్తీర్ణులయ్యారు. కళాశాలలో ద్వితీయ సంవత్సరంలో 258 మంది పరీక్షలు రాయగా.. 220 మంది, మొదటి సంవత్సరంలో 301 మందికి గాను 248మంది బాలికలు ఉత్తీర్ణులైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ విజయరాణి శనివారం తెలిపారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విద్యార్థిని వర్షిణి 978, సుప్రియ 974, మొదటి సంవత్సరంలో మానస బైపీసీలో 427 మార్కులు, మనీష 422 మార్కులు సాధించారు.

బాలుర ప్రభుత్వ కళాశాలలో 69 శాతం ఉత్తీర్ణత

స్థానిక బాలుర ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సర ఫలితాల్లో 102 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 71 మంది ఉత్తీర్ణులుకావడంతో 69 శాతం ఉత్తీర్ణత శాతం నమోదైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ ప్రసాద్ తెలిపారు. మొదటి సంవత్సరంలో 155 మందికి గాను 64 మంది ఉత్తీర్ణులు కావడంతో 41శాతం ఉత్తీర్ణత శాతం వచ్చిదన్నారు. కాగా కళాశాలలో ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో ఎం.అరవింద్ 955, ఎస్.మనికుమార్ బైపీసీలో 946 మార్కులు సాధించారు.

కడివెళ్ల మోడల్ స్కూల్ విద్యార్థులు..



బి.ఉదయ్‌కుమార్ (921),ఎస్. పావని (897)

ఎమ్మిగనూరురూరల్: మండల పరిధిలోని కడివెళ్ల ఏపీ మోడల్ స్కూల్లో ప్రథమ సంవత్సరం 50 శాతం, ద్వితీయ సంవత్సరం 69 శాతం సాధించినట్లు ప్రిన్సిపాల్ రాఘవేంద్ర తెలిపారు. ప్రథమ సంవత్సరంలో 77 మంది విద్యార్థులు పరీక్ష వ్రాయగా 38 మంది, ద్వితీయ సంవత్సరంలో 77 మందికి గాను 53 మంది ఉత్తీర్ణత సాధించారన్నారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో బి. ఉదయ్‌కుమార్ (921 ఎంపీసీ), ఎస్. పావని (897 బైపీసీ), ప్రథమ సంవత్సరంలో జె. షర్మిల (420 బైపీసీ), వర్ధజనామ్మ (399 బైపీసీ), ఎస్. ఇర్ఫాన్ (423 ఎంపీసీ), ఈ. హరిక ఎంపీసీ 415 మార్కులు సాధించినట్లు వెల్లడించారు.



ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులతో ఆదోని అక్షరశ్రీ కళాశాల యాజమాన్యం

అదేవిధంగా ఉర్దూ కళాశాల విద్యార్థుల్లో ద్వితీయ సంవత్సరం హెచ్‌ఈసీలో యాస్మిన్ 837 మార్కులు, ఫర్హాన 832 మార్కులు, రేష్మ 795 మార్కులను సాధించారు.

సత్తాచాటిన మోడల్ స్కూల్ విద్యార్థులు



సి. మహేంద్ర (974), ఎం. సంధ్య (974), శ్రీజ (974), అనిత (970), వైశాలి (934)



శిల్ప (439), సోని (430), ఇందు(435), శృతి (894), కేజీబీవీ,

గోనెగండ్ల : ఇంటర్మీడియెట్ ఫలితాల్లో ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. మొదటి సంవత్సరంలో 126 మంది విద్యార్థులకు గాను 57మంది ఉత్తీర్ణత సాధించారు. సెకండ్ ఇయర్‌లో 113 మంది పరీక్షలు రాయగా 80 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ షాహినా పర్వీన్ తెలిపారు. మొదటి సంవత్సరంలో 45 శాతం, సెకండియర్‌లో 71 శాతం ఫలితాలు వచ్చినట్లు తెలిపారు. మొదటి సంవత్సరంలో 45 శాతం, సెకండియర్‌లో 71 శాతం ఫలితాలు వచ్చినట్లు తెలిపారు. అలాగే ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సెకండియర్ బైపీసీలో ఎం. సానియా అనే విద్యార్థిని 719 మార్కులు సాధించినట్లు ఆ కళాశాల ప్రిన్సిపల్ యుగంధర్ తెలిపారు. కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలలో సెకెండియర్ ఎంపీసీలో శృతి అనే విద్యార్థిని 894 మార్కులు, ఫస్ట్ ఇయర్ ఎంపీసీలో హేమలత అనే విద్యార్థిని 427 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపల్ విద్యావతి తెలిపారు.

తగ్గిన ఉత్తీర్ణత శాతం

ఇంటర్మీడియెట్ ఫలితాల్లో గోనెగండ్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉత్తీర్ణత శాతం తగ్గింది. ఈ ఏడాది మొదటి సంవత్సరం ఇంటర్‌లో 115 మంది విద్యార్థులకు గాను కేవలం 10 మంది మాత్రమే(9 శాతం) పాస్ అయ్యారు. సెకండియర్‌లో 91 మందికి గాను 16 మంది మాత్రమే(18 శాతం) పాస్ అయ్యారు. దీంతో జూనియర్ కళాశాల విద్యాబోధన పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ఇంటర్‌లో మంత్రాలయం విద్యార్థుల ప్రతిభ



జి. తారణి, 949, కె.ఉపేంద్ర, 930, యాశ్విని, 917



సి. వెంకటేష్ 406, ఎం. స్వాతి 475

మంత్రాలయం : మంత్రాలయం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం ఇంటర్మీడియట్‌లో 75 మంది పరీక్షలు రాయగా 65 మంది పాసై 86శాతం ఉత్తీర్ణత , ఫస్ట్ ఇయర్‌లో 55 మందికి గానూ 66 మంది పాసై 88 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ రమేష్ తెలిపారు. ఇందులో కె. ఉపేంద్ర ఎంపీసీలో 930, సి. యాశ్విని బైపీసీ 917, ఫస్ట్ ఇయర్‌లో సి.వెంకటేష్ 406, కె. మమత 376, డి. విజయకుమార్ 381 మార్కులు సాధించారు. కస్తూరీబా గాంధీ బాలికల పాఠశాలలో సెంకడియర్‌లో 36 మందికి గానూ 35 పాస్ కాగా 97.3 ఉత్తీర్ణత శాతం, ఫస్ట్ ఇయర్‌లో 31కు గానూ 31 మంది పాసై 100 శాతం ఉత్తీర్నత సాధించినట్లు ఆ పాఠశాల స్పెషల్ ఆఫీసర్ శాంతి తెలిపారు. ఇందులో ఎంఎల్‌టీ గ్రూపులో ఎం. స్వాతీ 475 /500 మార్కులు సాధించినట్లు వెల్లడించారు. రచ్చుమర్రి ఏపీ మోడల్ స్కూల్లో జి. తారణి ఎంపీసీలో 949 మార్కులు సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ ప్రసాద్ తెలిపారు.

బనవాసి ఏపీఆర్‌జేసీలో వందశాతం ఉత్తీర్ణత



ధరంతిక (987), జాహ్నవి(986), వైష్ణవి (979), బి. లహరి (465), ఎస్. తస్లీమ(434) కె. హేమంతి (485)

ఎమ్మిగనూరురూరల్ : మండల పరిధిలోని బనవాసిఫారం ఏపీ గురుకుల కళాశాల విద్యార్థినులు ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో తమ సత్తా చాటుకున్నారు. శనివారం కాలేజి ప్రిన్సిపాల్ గిర్వాణి మాట్లాడుతూ రాయలసీమలోని కర్నూలు, కడప, అనంతపురం, చిత్తూరు జిల్లాలకు కలసి బనవాసి ఒక్కటే గురుకుల కాలేజీ ఉందని చెప్పారు. ప్రథమ సంవత్సరంలో 99.2, ద్వితీయ సంవత్సరంలో 100 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు చెప్పారు. ప్రథమ సంవత్సరంలో 127 కి గాను 126 మంది, ద్వితీయ సంవత్సరంలో 127 మందికి గాను అందరూ ఉత్తీర్ణత సాధించారు.

నందవరంలో బాలికల సత్తా



మానస (958) మోడల్ స్కూల్, రామేశ్వరి (917) నందవరం కేజీబీవీ, గౌసియా (942), నాగలదిన్నె

నందవరం : ఇంటర్మీడియట్ ఫలితాల్లో బాలికలు ఉత్తమ ఫలితాలు సాధించారు. మండల పరిధిలోని ఏపీ మోడల్ స్కూల్‌లో ఇంటర్ మొదటి సంవత్సరంలో 84 మందికి గాను 55 మంది(65.47 శాతం) ఉత్తీర్ణత సాధించారు. ద్వితీయ సంవత్సరంలో 67 మందికి గాను 44మంది (65.67 శాతం) ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ చంద్రశేఖర్ తెలిపారు. అలాగే కేజీబీవీలో ఇంటర్ మొదటి సంవత్సరంలో 19 మందికి గానూ 11 మంది (58 శాతం) ఉత్తీర్ణత సాధించారు. సెకెండియర్‌లో ఏడుగురు పరీక్షలు రాయగా అందరూ ఉత్తీర్ణత సాధించారు. నాగలదిన్నె జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరంలో 50 మంది పరీక్షలు రాయగా 32 మంది(64 శాతం) ఉత్తీర్ణత సాధించారు. ద్వితీయ సంవత్సరంలో 60 మందికి గానూ 54 మంది(90 శాతం) ఉత్తీర్ణత పొందారు.

ప్రతిభ చాటిన కోసిగి మోడల్ స్కూల్ విద్యార్థులు



వి.నందిని (919), జి.వెంకటేష్ (919), ఎం.సంగీత (916), డి.సాయి జ్యోతి (914), జె. శారద (445), పి. వెంకట లక్ష్మీ (439)



బి.రమాదేవి (398), రాకేష్ (948), లక్ష్మన్న (946), సృజంత్ (970), అంజలి (416), సంధ్య (396)

కోసిగి: మండల కేంద్రం కోసిగి ఏపి మోడల్ స్కూల్‌లో చదువుతున్న విద్యార్థులు ఇంటర్మీడియెట్‌లో ఉత్తమ ఫలితాలు సాధించినట్లు ప్రిన్సిపాల్ సమీరా రెడ్డి తెలిపారు. ద్వితీయ సంవత్సరంలో 52 మంది పరీక్షలు రాయగా 44 మంది విద్యార్థులు పాసై 84.61శాతం ఉత్తీర్ణత సాధించారు. ఫస్ట్ ఇయర్‌లో 59 మందికి గాను 44 మంది పాసై 74.57శాతం ఉత్తీర్ణత సాధించారు.

కోసిగి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో :

కోసిగి : కోసిగి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ద్వితీయ సంవత్సరంలో 168 మంది పరీక్షలు రాయగా 79 మంది పాసై 47.02శాతం ఉత్తీర్ణత సాధించారు. ఇందులో ఎస్.రాకేష్ అనే విద్యార్థి 948 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ లక్ష్మీదేవి తెలిపారు. ఫస్ట్ ఇయర్‌లో 208 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 64 మంది పాసై 30.77 శాతం ఉత్తీర్ణత వచ్చిందన్నారు.

కౌతాళం కస్తూర్బాలో వందశాతం ఫలితాలు

కౌతాళం: స్థానిక కస్తూర్బా పాఠశాలలో ద్వితియ సంవత్సరం ఇంటర్‌లో వందశాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ పుష్పలత తెలిపారు. కావ్య 877, శ్వేత 858, సంగీత 841 మార్కులు సాధించారన్నారు. మొదటి సంవత్సరం ఫలితాల్లో 16మందికి గాను 12మంది ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. అలాగే కౌతాళం ప్రభుత్వ జూనియర్ కళాశాల ద్వితీయ సంవత్సరంలో 41.25శాతం ఉత్తీర్ణత సాధించింది. మొదటి సంవత్సరంలో కేవలం 17.14శాతం ఉత్తీర్ణత సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ శ్రీరామ్ తెలిపారు.

పెద్దకడబూరు ఏపీ మోడల్ స్కూల్‌లో 91 శాతం

పెద్దకడబూరు: పెద్దకడబూరు ఏపీ మోడల్ స్కూల్ ఇంటర్మిడియెట్ ఫలితాల్లో 91 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ రంగన్న తెలిపారు. సెంకడియర్‌లో 70 మంది పరీక్షలు రాయగా 64 మంది పాసయ్యారన్నారు. ఫస్ట్ ఇయర్‌లో 91 మందికి గానూ 70 పాసై 77 శాతం ఉత్తీర్ణత శాతం వచ్చిందన్నారు. కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో సెకండియర్‌లో 16 మందికి 12 మంది పాసై 75 శాతం ఉత్తీర్ణత, ఫస్ట్ ఇయర్‌లో 20 మందికి గానూ 10 మంది పాసై 50 శాతం ఉత్తీర్ణత వచ్చినట్లు స్పెషల్ ఆఫీసర్ రుక్మాన్ తెలిపారు. కె. రాజేశ్వరి ఎంపీసీలో 888, కె. భార్గవి 884, ఫస్ట్ ఇయర్‌లో కె.జి. నాగలక్ష్మీ 433 మార్కులు సాధించారు.

ప్రైవేట్ కళాశాలల జోరు



ఉత్తమ ఫలితాలు సాధించిన నారాయణ కళాశాల విద్యార్థులతో ప్రిన్సిపాల్

ఎమ్మిగనూరుటౌన్: ఇంటర్మీడియెట్ ఫలితాల్లో పట్టణంలోని పలు ప్రైవేట్, కార్పొరేట్ జూనియర్ కళాశాలు జోరు కొనసాగించాయి. నారాయణ కళాశాలలో మొదటి సంవత్సరం ఎంపీసీలో సామ్య 465, రాజ్యలక్ష్మి 462, రంజిత్ రెడ్డి 462 మార్కులు సాధించారు. అదేవిధంగా బైపీసీలో కె.అభినయ 435, సఫియా మహిన్ 429, ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో గిరివర్ధన్ సాయి 984, గాయిత్రీ 983, శివాని 983 మార్కులు సాధించారు. బైపీసీలో పి.నికిత 985 , గౌసియా అంజుమ్ 960 మార్కులు పొందినట్లు కళాశాల డీజీఎం గోవర్ధన్‌రెడ్డి, డీన్ ఆంజినేయ రెడ్డి, ఏజీఎం రమణారెడ్డి తెలిపారు.

రమణీయం.. రథోత్సవం



అశేష జనవాహిని మధ్య సాగుతున్న రథోత్సవం

ఆదోని అర్బన్: పట్టణ శివారులోని కోటనగర్‌లో వెలిసిన శ్రీ కోట భద్రకాళి సమేత వీరభద్రేశ్వరస్వామి మహా రథోత్సవం ఆలయ కమిటీ అధ్యక్షులు దేవిశెట్టి మంజునాథ్ ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం కనుల పండువగా భక్తులు నిర్వహించారు. ఉదయం స్వామివార్లకు విశేష పూజలు నిర్వహించారు. సాయంత్రం స్థానిక శ్రీపేట వీరభద్రేశ్వరస్వామి ఆలయం నుంచి ఊరేగింపుగా కలశాలను కోట భద్రకాళి సమేత వీరభద్రేశ్వరస్వామి ఆలయం వరకు తీసుకొచ్చారు. రథోత్సవం ముందు నందికోలాటలు, బీరప్పడోలులతో భక్తులు చిందులు వేశారు.

రామలింగేశ్వర స్వామి రథోత్సవం

కోసిగి: మండల పరిధిలోని కందుకూరు గ్రామంలో వెలసిన రామలింగేశ్వర స్వామి మహా రథోత్సవం వేలాది మంది భక్తుల మధ్య శనివారం రమణీయంగా సాగింది. అలాగే రామలింగేశ్వర స్వామి ఆలయంలో శనివారం ఉదయం ఆలయ గోపుర కలస స్థాపన, కుంభాభిషేకం నిర్వహించారు. శివపార్వతుల కల్యాణం వేదమంత్రోచ్చారణ మధ్య నిర్వహించారు. పూజ కార్యక్రమానికి కర్ణాటక రాష్ట్రం బిచ్చాలి సావిర దేవర సంస్థాన మఠం పీఠాధిపతి వీరతపస్వి వీరభద్ర శివచార్య మహాస్వామి, హాల్వి మఠం పీఠాధిపతి అభినవ మహంతేష్ స్వామి, కర్ణాటక రాష్ట్రం నీలగల్ పీఠాధిపతి పంచాక్షర శివచార్య మహాస్వామి, సోమవారపేట హరేమఠ పీఠాధిపతి అభినవ రాయచోటి వీర శివచార్య మహాస్వామి, రాయచూరు మంగళవారపేటె మఠం పీఠాధిపతి సంగమేశ్వర మరిదేవర స్వామిలు ముఖ్య అతిథులుగా హాజరైయ్యారు. అలాగే వైఎస్సార్ సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు వై. ప్రదీప్ రెడ్డి, టీడీపీ ఇన్‌చార్జ్ రాఘవేంద్ర రెడ్డిలు హాజరయ్యారు.



కందుకూరులో పీఠాధిపతులతో కలిసి పూర్ణాహుతి పూజలు చేస్తున్న వై. ప్రదీప్ రెడ్డి

నందవరంలో పంపాపతి రథోత్సవం

నందవరం : నందవరం గ్రామ ప్రజల ఆరాధ్యాదైవం, వీరశైవల దైవం శ్రీ గురు పంపాపతిస్వామి మహారథోత్సవం శనివారం సాయంత్రం ఆశేష భక్త జనవాహినిల మధ్య అత్యంత రమనీయంగా సాగింది. భక్తులు మేళా తాళాలతో ఊరేగింపుగా పూర్ణ కుంభాలతో వెళ్లి స్వామి వారికి నైవేద్యం సమర్పించారు. రథోత్సవంలో మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ శివారెడ్డిగౌడ్ పాల్గొన్నారు. అలాగే మండల పరిధిలోని గంగవరంలో పంపాపతి జాతర కనుల పండువగా నిర్వహించారు.

మేళిగనూరులో జాతర

కౌతాళం: మండల పరిధిలోని మేళిగనూరులో వెలసిన రామలింగేశ్వరస్వామి జాతర మహోత్సవం శనివారం వైభవంగా నిర్వహించారు. పాల్తూరు చెన్నవీరమహాస్వామి, ఆలయ ధర్మకర్త మల్లికార్జునస్వామిల ఆధ్వర్యంలో తెల్లవారు జామున తుంగభద్ర నదిజాలతో పూజలు చేపట్టారు. నూతనంగా చేయించిన రథంపై స్వామివారి రథోత్సవం వైభవంగా చేపట్టారు.

వైభవంగా లక్ష్మీ చెన్నకేశవస్వామి రథోత్సవం





పూజలు చేస్తున్న జగన్‌మోహన్‌రెడ్డి దంపతులు, రథోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి

ఎమ్మిగనూరురూరల్: మండల పరిధిలోని కడిమెట్ల గ్రామంలో శనివారం సాయంత్రం ఆశేష జనవాహిన మధ్య లక్ష్మీచెన్నకేశవస్వామి మహా రథోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ఉదయం నుంచే దేవాలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం రథం ముందు వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు జగన్‌మోహన్‌రెడ్డి దంపతులు, హోమం, పూజలు నిర్వహించారు. అనంతరం వేలాది భక్తుల హర్షధ్వానాల మధ్య రథాన్ని గ్రామ వీధుల్లో ఊరేగించారు. వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవ రెడ్డి, ఆయన మనవళ్లు పవన్‌కళ్యాణ్‌రెడ్డి, రాజీవ్‌రెడ్డి, ఎంపీపీ గొల్ల కేశన్న, నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు. అలాగే సిరాలదొడ్డి గ్రామంలో శ్రీ రామదాసు స్వామి రథోత్సవరం వైభవంగా జరిగింది.

ఘనంగా అంపయ్య పౌర్ణమి

గోనెగండ్ల : మండలంలోని అయ్యకొండ గ్రామంలో శనివారం అంపయ్య పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శ్రీ చింతలముని, నల్లారెడ్డి స్వామి వారి ప్రభోత్సవం కనుల పండుగగా సాగింది. మండల పరిధిలోని ఎర్రబాడు గ్రామంలో చెన్నకేశవ స్వామి జాతర, రథోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. స్వామి వారిని ప్రత్యేకంగా వెండి ఆభరణాలు, పట్టు వస్త్రలతో అలంకరించారు. వేముగోడు గ్రామంలో సుంకులాపరమేశ్వరి దేవి రథోత్సవాన్ని వైభవంగా జరుపుకున్నారు.

ఘనంగా హనుమాన్ విజయోత్సవం

ఆదోని అర్బన్: హనుమాన్ విజయోత్సవం సందర్భంగా పట్టణశివారు రణమండలకొండలో వెలిసిన రణమండల ఆంజనేయస్వామి వారికి ప్రత్యేక పూజలు జరిగాయి. ఆలయ నిర్వాహకుడు టీజీ పాండురంగ శెట్టి ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు చేపట్టారు.